

కిశోర వికాసంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - రావులపాలెం

ఊబలంక ఉన్నత పాఠశాలలో శుక్రవారం హెచ్ఎం సిహెచ్.వి.శ్రీనివాస్ అధ్యక్షతన ఐసిడిఎస్ ఊబలంక సెక్టార్ సూపర్‌వైజర్ నాగసత్యవేణి ఆధ్వర్యంలో కిశోర వికాసంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. నాగసత్యవేణి మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు కొత్తపేట ఇంచార్జ్ సిడిపిఒ ఎ.గజలక్ష్మి ఆదేశాలతో పాఠశాలల్లో కిశోర వికాసం ద్వారా విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. టీమ్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ఉపాధ్యాయులు, మహిళాపోలీస్ భవానీ, వెల్ఫేర్ అసిస్టెంట్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న కిశోర వికాసం ఫెసిలిటేటర్ టీమ్

బయోమెట్రిక్, ఇకెవైసి అప్‌డేషన్ తప్పనిసరి

జెసి టి.నిషాంతి

ప్రజాశక్తి - అమలాపురం

కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అమలు చేసే సంక్షేమ పథకాల లబ్ధిని పొందేందుకు ప్రతి ఒక్కరు ఆధార్ నమోదు బయోమెట్రిక్, ఇకెవైసి అప్‌డేషన్ తప్ప నిసరిగా చేయించు కోవాలని జెసి టి.నిషాంతి పిలుపునిచ్చారు. శుక్ర వారం స్థానిక కలెక్టరే ట్ నందు ఆధార్ నమోదు, అప్‌డేషన్ వంటి అంశాలలో సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి కార్యశాలను నిర్వహిస్తారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ జీరో నుంచి ఆరు సంవత్స రాల వయస్సు గల పిల్లలందరూ చైల్డ్ ఆధార్ ను ప్రభుత్వ, ప్రయివేటు ఆసు పత్రులు, గ్రామ వార్డు సచివాలయాల ద్వారా జనన ధ్రువపత్రాలు పొందుతూ వాటి ఆధారంగా నమోదు చేయించుకోవాలన్నారు. ఐదు సంవత్సరాలు పైబడి ఏడు సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేసు కోవాలని సూచించారు. జనన ధ్రువపత్రాలు ఆధారంగా చైల్డ్ ఆధార్ నమోదుకు కిట్స్ పిహెచ్‌సిలు, సచివాలయాల్లో అందుబాటులో ఉన్నాయని వాటి ఆధారంగా అర్హులందరూ నమోదు చేసుకోవాల న్నారు. కోనసీమ జిల్లాలో 7-17 సంవత్సరాల మధ్య వయస్సు గల బాల బాలికలు లక్ష మంది వరకు ఉన్నారని వీరందరూ తప్పనిసరిగా సమీపంలోని గ్రామ వార్డు సచివాలయాలు కామన్ సర్వీస్ కేంద్రాలను ఆశ్రయించి ఆధార్ బయోమెట్రిక్, అప్‌డేషన్‌ోయించుకోవాలని లేని పక్షంలో పాస్ పోర్ట్, విద్యార్థిని, విద్యార్థులకు ఉపకార వేత నాలు ఉన్నత చదువులకు సంబంధించిన ప్రవేశాలలో ప్రభుత్వ పథకాల రాయితీలు పొందడంలో పలు సమస్యలు ఉత్పన్న మవుతాయని ఆమె స్ప ష్టం చేశారు. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ద్వా రా ఈ యొక్క కార్డులను జారీ చేస్తారన్నారు. భారతదేశంలో పౌరులందరికీ విశిష్ట గుర్తింపు నిస్తూ ప్రామా ణికంగా ఈ యొక్క కార్డును 0-6 వరకు బయోమెట్రిక్ లేకుండా చైల్డ్ ఆధార్ ఏడు సంవత్సరాల వయస్సు పైబడిన వారికి బయోమెట్రిక్ ఆధారిత ఆధార్ జారీ చేస్తారన్నారు. ఆధార్ చట్టం 2016 ప్రకారం, ఆధార్ జీవిత దశల నిర్వ హణ వ్యవస్థను నకిలీలకు ఆస్కారం లేకుండా పర్య వేక్షిస్తుందన్నారు. 0-6 సంవ త్సరాల మధ్యగల చిన్నా రులు ఆధార్ నమోదులో మహిళా శిశు సంక్షేమం వైద్య ఆరోగ్య శాఖలు కీలకంగా వ్యవహరించాలన్నారు. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ సహాయ మేనేజర్ గిరిధర్ జిల్లాలో జిఎస్‌డబ్ల్యూఎస్, కామన్ సర్వీస్ సెంటర్, పోస్టల్ అధికారులు బ్యాంకుల ప్రతినిధులకు ఆధార్ నమోదు, అప్డేషన్ లో ఉత్పన్నమైన సాంకేతిక సమస్యలను సందేహాలను నివృత్తి చేశారు. అదేవిధంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రవంతంగా ఆధార్ నిర్వహణకు సంబంధించిన అంశాలపై అందరికీ పరిపూర్ణమైన అవగాహనను పెంపొందించారు. చిట్ట చివరి వ్యక్తుల వరకు ఆధార్ నమోదు, శిశు ఆధార్ నమోదు స్థితిగతులు జనన రిజిస్ట్రేషన్, సివిల్ రిజిస్ట్రేషన్ విధానం, జనన నమోదు చేస్తూ ఆధార్ రిజిస్ట్రేషన్, తల్లి, తండ్రి లేని పిల్లల ఆధార్ రిజిస్ట్రేషన్ అంశం, గ్రామీణ నిరుపేదలకు పంచాయతీల్లో జనన ధ్రువపత్రాలు తీసుకోవాలన్నారు. అవగాహన లేమితో జనన ధ్రువ పత్రాలు సకాలంలో పొందకుండా వారికి అవస రమైన సందర్భంలో అడిగినా ఆశ్రయించి జనన పొందు తున్నారని దీనితో రెండు జనన ధ్రువపత్రాలు జారీ అవుతున్నాయన్నారు. ఆ విధంగా కాకుండా ప్రజలను ముందుగానే జనన ధ్రువ పత్రం తీసుకునేలా స్పష్టమైన అవగాహనను పెంపొందించాలని లేని పక్షంలో లీగల్ సమస్యలు వచ్చే అవకాశం ఉందని గిరిధర్ అధికారులకు సూచించారు. బయో మెట్రిక్ వేలి ముద్రలు స్పష్టమైన అవగాహనతో సేకరించాలని సూచిం చారు. లేనిపక్షంలో ఆస్తులు క్రయవిక్రయాలు సంక్షేమ పథక ఫలాలైన సామాజిక భద్రతా పింఛన్, రేషన్ బియ్యం పొందడంలో ఈ కేవైసీ లో సమస్యలు తలె త్తుతాయని సూచించారు. ఆధార్ కార్డు జారీ అయిన పిదప జనన తేదీని మా ర్చుకునేందుకు ఒక అవకాశం మాత్రమే ఉంటుందని పేరు మార్చుకు రెండు సార్లు అవకాశం, జెండర్ మార్చుకు ఒక అవకాశం మాత్రమే ఉంటాయన్నారు. ఆధార్ ఇకెవైసి అథెంటికేషన్ ప్రాసెస్సు చేయాలని, ఆధార్ జనరేషన్ అంతా ఆన్లైన్ లోనే జరగాలని సాంకేతిక సమస్యలు మూడు రకాలుగా ఉంటాయని ఆయన సూచించారు. ఆపరేటర్ల పరీక్షల నిర్వహణకు సహకరిస్తామని అధికారులు సూచించారు. వయోవృద్ధుల చేతి వేలి ముద్రల బయోమెట్రిక్ నమోదు కాని పక్షంలో ఐరిస్ రేషన్ పొందడానికి వీలుగా ప్రత్యా మ్నాయంగా ఏర్పాట్లు యుఐడిఎఐ చేస్తుందన్నారు. డేటా క్వాలిటీ తిరస్కరణ విశ్లేషణ అంశాల పట్ల అవగాహన కల్పించారు. మోసపూరి త అంశాలు తావు లేకుండా బయోమెట్రిక్ ఈ కేవైసీ పట్ల అప్రమత్తం గా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆడిటింగ్ కె. మాధవి, పి.శ్రీకర్, దేవర కొండ అఖిల, ఐసిడిఎస్ పీడీ శాంతి కుమారి, డిఎంహెచ్ఓ డాక్టర్ దుర్గారావు దొర, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ, జిఎస్‌డబ్ల్యూఎస్ కో-ఆర్డినేటర్ ఎస్.త్రినాధరావు, జిల్లా కో-ఆర్డినేటర్ సువిజయ్, పోస్టల్ కామన్ సర్వీస్ సెంటర్ ప్రతినిధులు బ్యాంకు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న జెసి టి.నిషాంతి

సమస్యల పరిష్కారానికి వినతి

ఎంఎల్ఎ ఆనందరావును కలిసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

ప్రజాశక్తి - అమలాపురం

నియోజకవర్గంలో విద్యాశాఖలో పనిచేయుచున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు ద్వారా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సమగ్ర శిక్షలో పనిచేయుచున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, హెచ్ ఆర్ పాలసీని అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, మినిమం టైం స్కేల్, హెచ్ఆర్ఏ వేతనాలను పెంచాలని ప్రస్తుతం ఉన్న పార్ట్ టైం విధానం రద్దుచేసి ఫుల్ టైం ఒకేషనల్ టీచర్ గా మార్చి వేతనాలను పెంచాలన్నారు. అవుట్సోర్సింగ్ సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చి మినిమం టైం స్కేల్ అమలు చేయాలని పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని వేతనాలతో కూడిన మెడికల్ లీవులు మంజూరు చేయాలని మెరుగైన హెల్త్ స్కీమ్‌ను అమలు చేయాలని మరణించిన ఉద్యోగుల కుటుంబాలను ఆదుకుని కారుణ్య నియామకాలు చేపట్టాలని మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూకపెయ్యి గంగాధర్ రావు, బత్తుల శీను, మెండ శ్రీను, తంగెళ్ల శీను, గూటం నాగన్న, పోలిశెట్టి కుమార్, ఆర్.రమాదేవి, పండు, ముకేశ్, జె.నాగలక్ష్మి, రెహ మాన్, జనిపల్లి అశోక్ బాబు, నెల్లి వెంకటరావు, నేదు నూరి త్రినాథ్, దొంగ నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఎంఎల్ఎ ఆనందరావుకు వినతి పత్రం అందజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

పర్యావరణ పరిరక్షణ కోసం సైకిల్ యాత్ర

ప్రజాశక్తి - ఆత్రేయపురం

పర్యావరణాన్ని రక్షించేందుకు పచ్చదనాన్ని కాపాడటం కోసం ర్యాలీ ఫర్ ఆక్సిజన్ పేరుతో ప్రపంచ వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేస్తున్న తమిళనాడుకు చెందిన ముత్తు సెల్వన్‌ను కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు శుక్రవారం అభినందించారు. ప్రతీ గ్రామంలో మొక్కలు నాటా లని అవగాహన కల్పిస్తూ ఈ యాత్రలో భాగం గా ఆత్రేయపురం చేరుకున్న సెల్వన్‌ను దుశ్శాలువాతో సత్కరించిన ఎంఎల్ఎ సత్యానందరావు అభినందనలు తెలియజేసి సెల్వన్‌కు ఆర్థిక సాయాన్ని అందజేశారు.



సెల్వన్ ను అభినందిస్తున్న ఎంఎల్ఎ సత్యానందరావు

ఆటల పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - రామచంద్రపురం

నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీల్లో రామచంద్ర పురం పట్టణానికి చెందిన మోడరన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు వాలీబాల్ విభాగంలో రన్నర్స్ గా నిలిచి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వాలీబాల్ పోటీల్లో రన్నర్స్ గా నిలిచిన విద్యార్థులను మోడరన్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ లయన్ జివి.రావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి. వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి.మాణిక్యం, అధ్యాపక బృందం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.



మోడరన్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో లయన్ వి.రావు

రోడ్లపై బురద మట్టితో ప్రయాణికుల అవస్థ

ప్రజాశక్తి - రామచంద్రపురం

పంట కాలువలు తవ్వి ఆ బురద మట్టి ని మెయిన్ రోడ్లపై వేయడంతో ప్రయాణికులు ఇక్కట్లకు గురవుతున్నారు. రామచంద్రపురం మండలంలో ఇంజరం కాలువ, కె.గంగవరం మండలం లోని శివల గ్రామం నుంచి యర్రపోతవరం కాలువ తవ్వకాలు చేపట్టారు. అయితే కాలువల నుంచి తీస్తున్న బురద మట్టి, వ్యర్థ పదార్థాలు మెయిన్ రోడ్డు పై వేస్తున్నారు. సగం రోడ్డు ఇలా బురద మట్టి వేయడంతో రోడ్డు పాడవుతోంది. రాత్రి సమయంలో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయి. అధికారులు చర్యలు చేపట్టాలని పరిసర ప్రాంతాల ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.



యర్రపోతవరం నుంచి శివల మెయిన్ రోడ్డు పై వేస్తున్న బురద మట్టి

కృత్రిమ పశుసంతతి పథకాన్ని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రభుత్వం అందిస్తున్న కృత్రిమ పశుసంతతి పెంపు పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఏడి ఎల్.అనిత అన్నారు. నవాబుపేటలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మేలు జాతి లేగ దూడలప్రదర్శన నిర్వహించారు. ఆరు నెలల లోపు గల వివిధ దూడల ప్రదర్శనలో ఉత్తమమైన మూడింటిని ఎంపిక చేసి, వాటిని పోషిస్తున్న రైతులకు ప్రశంస బహు మతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా డిఎల్‌డిఎ డాక్టర్ కళ్యాణి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివద్ధికి చేస్తున్న కషిని వివరించారు. అలాగే వెటర్నరీ ఏడి అనిత మాట్లాడుతూ ఆధునికీకరించిన లింగ నిర్ధారిత గర్భధారణ ద్వారా కోరుకున్న పెయ్య దూడలను పొంద వచ్చని, ఈ రకమైన విధానం ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యవంతమైన దూడల పెంపకం ద్వారా అధిక పాలనిచ్చే పాడి పశువులను పొందవచ్చని సూచించారు. అనంతరం నట్టల నివారణ మందులు, కాల్షియం, లివర్ టానిక్స్, పాలకేనలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు డాక్టర్ జి.భాను ప్రసాద్ రావు, డాక్టర్ వివి.రమణమూర్తి, డాక్టర్ వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



లేగ దూడల పదర్శనలో మాట్లాడుతున్న వెటర్నరీ ఎడి అనిత

డివైడర్ మూసివేతతో ఇబ్బందులు

ప్రజాశక్తి - ఆలమూరు

216ఏ జాతీయ రహదారిలో మండలంలోని చెముడులంక ప్రధాన కూడలిలో డివైడర్ మూసివేయడం వల్ల గ్రామస్తుల అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ వివరించారు. ఈమేరకు ప్రధాన కూడలి లోని డివైడర్ ను పరిశీలించేందుకు గ్రామానికి వచ్చిన హైవే అధికారులను ఆయన ప్రశ్నించారు. డివైడర్ ఏర్పాటు కోరుతూ ఇప్పటికేకలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్, హైవే పీడీ సురేంద్రనాథ్ కు పిర్యాదు చేసి వినతిపత్రం అందజేసినా ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. డివైడర్ లేకపోవడం వల్ల రెండు వైపులా రెండు కిలోమీటర్ల మేర వెళ్లి రహదారుని దాటవలసి వస్తుందన్నారు. గ్రామస్తులు ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్నా హైవే అధికారులు పట్టించుకోలేదన్నారు. ఇకనైనా ప్రజల సౌకర్యార్థం డివైడర్ ఏర్పాటు చేయాలని లేకుంటే సర్వీస్ రోడ్డు నిర్మించాలని హైవే అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. లేకుంటే శాంతియుతంగా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట వైసిపి నేత దొండపాటి శ్రీను, మాజీ సర్పంచ్ బి.వీరవెంకట్రావు, అడబాల సుబ్బారావు, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

ఇసుకలారీలతో ఏటిగట్టు రోడ్డు ధ్వంసం

ప్రజాశక్తి - కె.గంగవరం

మండలంలో కూళ్ల నుంచి కోటిపల్లి వరకు గల ఏటిగట్టు రోడ్డు ఇసుక లారీలతో ధ్వంసమైంది. సుమారు 20 కి.మీ పొడవు ఉండే ఈ మెయిన్ రోడ్డుపై నిత్యం పెద్ద ఎత్తున ఇసుకలోడుతో టిప్పర్లు, లారీలు రావులపాలెం నుంచి అధిక లోడుతో ఇసుకను కాకినాడకు తరలిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నిత్యం వందలాది లారీలు ఇసుకలోడుతో ఏటి గట్టు రోడ్డును ధ్వంసం చేస్తు న్నాయి. భారీ లోడ్‌తో పాటు అధిక వేగంతో వెళుతున్న లారీల వల్ల ప్రయాణి కులకు ప్రాణ సంకటంగా తయారైంది. ఒకవైపు పంట కాలవ మరొకవైపు గోదావరి మధ్య ఉన్న ఏటిగట్టు రోడ్డు పై ఎటువైపుకు తప్పుకోవాలని ప్రయా ణికులకు ప్రమా దం పొంచింది. రాత్రి సమ యంలో ఏటిగట్టు రోడ్లపై పలు ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయి. ఏటి గట్టు రోడ్డుపై ట్రాఫిక్ నియంత్రి ంచాలని, అధిక లోడుతో వస్తున్న లారీలకు అనుమతులు నిషేధించాలని, ఏటిగట్టు రోడ్ల మరమ్మతులు చేపట్టి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కూళ్ల, నరజాడ, పామర్రు, సుందర పల్లి, కోటిపల్లి, పరిసర ప్రాంతాల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



కూళ్ల వద్ద ఇసుక లారీతో ట్రాఫిక్ సమస్య, పాడైన రోడ్డు

రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సులు



అమలాపురంలో రక్తదానం చేస్తున్న ఆర్‌టిసి సిబ్బంది

ప్రజాశక్తి - యంత్రాంగం

రోడ్డు భద్రతపై జిల్లాలో పలుచోట్ల అవగాహనా సదస్సులు శుక్రవారం నిర్వహించారు. ఈసంద్భంగా అధికారులు విద్యార్థులకు, ఆటోయూనియన్‌లకు తదితరులకు పలు సూచనలు చేశారు.

అమలాపురం: ఆర్‌టిసిలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన రహదారి భద్రతా మాసోత్సవాలు పురస్కరించుకుని ముగింపు వేడుకలు భాగంగా అమలాపురం డిపో గ్యారేజ్ నందు కోనసీమ జిల్లా ప్రజారవాణాధికారి ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డిటిఒ శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్రైవర్లు అందరూ ట్రాఫిక్ పట్ల అవగాహన పెంచుకుని మరింత అప్రమత్తతో డ్రైవింగ్ చేయాలని సూచించారు. అమలాపురం పట్టణ సిఐ వీరబాబు మాట్లడుతూ డ్రైవరులు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రమాదాలను నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ముగ్గురు ఉత్తమ యాక్సిడంట్ ఫ్రీ డ్రైవరులకు, డిపో స్థాయిలో 12 మందికి ఉత్తమ యాక్సిడంట్ ఫ్రీ డ్రైవర్లకు ప్రశంసా పత్రాలను అందజేసి వారిని సత్కరించారు. అంతేకాకుండా రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అమలాపురం డిపో నందు రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా ప్రజా రవాణాధికారి ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రోటరీ బ్లడ్ బ్యాంక్, రెడ్ క్రాస్ వారి సహకారం సహకారంతో ఈ రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో అమలాపురం, రావులపాలెం, రాజోలు డిపోల నుండి 62 మంది రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో అమలాపురం డిపో మేనేజర్ మూర్తి, రావులపాలెం డిపో మేనేజర్ రమణ, రాజోలు డిపో మేనేజర్ ధనమ్మ , రామచంద్రాపురం డిపో మేనేజర్ భాస్కర్ రావు, ఆర్‌టిసి సిబ్బంది పాల్గొన్నారు. **రాజోలు:** రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యతని రావులపాలెం వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాస్ అన్నారు. 36 వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం రాజోలు డిగ్రీ కళాశాలలో రహదారుల భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. రహదారి నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని అన్నారు. అతివేగం ప్రమాదాలకు కారణమని అన్నారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలు తీసుకోవడం నేరమన్నారు. మైనర్ పిల్లలకు తమ వాహనాలు ఇవ్వటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. త్రిబుల్ రైడింగ్ చట్టరీత్యా నేరం అన్నారు. త్రిబుల్ రైడింగ్ చేసేవారిపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. లైసెన్స్ లేనివారిని డ్రైవర్లుగా స్కూలు వ్యాన్లకు నియమించవద్దని చెప్పారు. అవగాహనతో వాహనాలు నడపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రినిపల్ సాయిబాబు, రాజోలు సిఐ నరేష్, ఎస్ఐ రాజేష్ కుమార్, రోడ్డు రవాణ అధికారి షన్ముఖ శ్రీనివాస్, పిఆర్ఒ నల్లిరాజు, జొన్నలగడ్డ గోపాలకృష్ణ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం:** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భగా శుక్రవారం పాతఇంజరం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఎదుర్లంక వారధి వద్ద బాలయోగి, విజయ గౌతమ్ ఆటో యూనియన్ సభ్యుల సమక్షంలో శుక్రవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి డి.శ్రీనివాసరావు ముఖ అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆటో నడిపేటప్పుడుజాగ్రత్తగా నడపాలని, ఎక్కువ మంది పిల్లలను ఎక్కుంచుకో రాదని, మద్యం తాగి నడపరాదని, స్కూల్ పిల్లలను తీసుకోని వెళ్లేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ అధికారి కెఆర్.రవి కుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ అధికారి కాళే విశ్వేశ్వరరావు, ఆటో యూనియన్ నాయకులు రాచకొండ రాధాకృష్ణ, లంక సత్యనారాయణ, జనిపల్లి రాజు, మల్లాడి నాగరాజు పాల్గొన్నారు.



పాత ఇంజరంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు



రాజోలులో మాట్లాడుతున్న రావులపాలెం వెహికల్ ఇన్‌స్పెక్టర్

గాడిలంకలో సంక్షేమ పథకాలపై సర్వే

ప్రజాశక్తి - ముమ్మిడివరం

జిల్లా కోర్టు ఆదేశాల మేరకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన 12 మంది సభ్యుల బందం శుక్రవారం మండలంలో ఎంపిక చేసిన గాడిలంక గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, బాల్య వివాహాలు, వికలాంగుల యోగ క్షేమాలపై సర్వే చేపట్టారు. ఈ సర్వేలో ఇంటింటికీ వెళ్లి వికలాంగులకు అందుతున్న సంక్షేమ పథకాలు, బాల్య వివాహాలు ఏమైనా జరుగుతున్నాయా, వాటి వల్ల కలిగే అనర్థాలు వంటి విషయాల పై వివరించారు కమ్యూనిటీ ఆరోగ్య అధికారిణి కె,కృపాభాయి మాట్లాడుతూ సమాజంలోని మహిళలంతా విద్యా వంతులైనపుడే బాల్య వివాహాల నిరోదానికి అడ్డు వేయవచ్చునని పేర్కొన్నారు. .ఈ బృందంలో పారా లీగల్ వాలంటీర్లు, ప్యానల్ లాయర్లు, అంగన్ వాడీ వర్కర్లు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



వరి పొలాల్లో తెగుళ్ల పరిశీలన

ప్రజాశక్తి - రామచంద్రపురం

దాళ్వా వరి చేలులో తెగుళ్లను ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విద్యాలయం, జిల్లా వ్యవసాయ సాంకేతిక సలహా (ఏరువాక) కేంద్రం, ప్రధాన శాస్త్రవేత్త కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.నంద కిషోర్, అమలాపురం జిల్లా వనరుల కేంద్రం ఎడి ఎ.రాజశేఖర్, ఎఒ మనోహర్ పరిశీలించారు. కె.గంగవరం మండలం లోని శివల, దంగేరు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి బి.రవితో కలిసి పరిశీలించారు. వరి పంట లో అక్కడక్కడా జింకు లోపం, పొటాష్ లోపం ఉందనీ, కాండం తొలేచే పురుగు, ఉల్లికోడు గమనించమని తెలిపారు. వరిలో. జింకు లోపాన్ని సవరించటానికి లీటరు నీటికి 2 గ్రాముల జింకు సల్ఫేటు ఒక లీటరు నీటిలో కలుపుకుని 5 రోజుల వ్యవదిలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు. పొటాష్ లోపం నివారణకు పొలాల్లో యూరియా తో పాటు ఎకరాకు 20 కేజీల పొటాష్ ఎరువు నుకలిపి వేసుకోవాలన్నారు. కాండం తొలేచే పురుగు: పొలంలో 5 శాతం కంటే ఎక్కువ చనిపోయిన మొవ్వులు గమనించినట్లయితే వెంటనే నివారణ చేపట్టాలన్నారు. నివారాణకు క్లోరిపైరిఫాస్ 2.5 మిలీ లేదా క్లోరంట్రానిలిప్రోల్ 0.3 మిలీ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలన్నారు. ఎకరానికి కార్బొప్యురాన్ 3జి గుళికలు 10 కేజీలు (లేదా) కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 4జి గుళికలు 8 కేజీలు (లేదా) క్లోరంట్రానిలిప్రోల్ 0.4జి గుళికలు 4 కేజీలు చొప్పున వేయాలన్నారు. ఉల్లికోడు నివారణ కోసం ఎకరాకు 10 కేజీల కార్బొఫ్యూరాన్ 3జి గుళికలు పొలంలో నీరు తగ్గించి చల్లుకోవాలన్నారు. ఈ గుళికలు ఏవిధమైన ఎరువులు పురుగు మందులను కలిపి వేయరాదు. గుళికలు చల్లున్నప్పుడు ముక్కుకు మాస్క్ చేతులకు గ్లౌస్ ఖచ్చితంగా ధరించాలి. అలగే ఉదయం సాయంత్రం పూట మాత్రమే వేయాలి మధ్యాహ్నం ఎండ సమయం లో వేయరాదనీ వివరించారు. ఈ క్షేత్ర సందర్శనలలో గ్రామ విహెచ్ఎ, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.



జింక్ లోపించిన వరిదుబ్బు పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

ఎలుకల నిర్మూలన మందు పంపిణీ

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండలంలోని ప్రతి రైతు సేవా కేంద్రంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం శుక్రవాంంవ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ వ్యవసాయ సహాయకుల నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎలుకల నుండి వరి పంటను కాపాడేందుకు బ్రోమోడియోలోన్ ఎలుకల మందును ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కె.ప్రవీణ్ తెలిపారు. రైతులు ఈ మందును 2 గ్రాముల బ్రోమోడియోలోన్, 2 గ్రాముల నూనె, 96 గ్రాముల నూకలను కలిపి ఎలకల కొరకు ఎర తయారు చేసుకోవాలని అన్నారు. ఈ మిశ్రమాన్ని చిన్న పొట్లాలుగా కట్టి ఎలుకల కన్నాల్లో ఉంచితే ఎలుకలను సమర్థవంతంగా నిర్మూలించడం సాధ్యమవుతుందని అన్నారు. ఈ మందును రైతు సేవా కేంద్రాల నుంచి ఉచితంగా పొందవచ్చని, రైతులు సొంతంగా నూకలు తీసుకువెళితే కేంద్ర సిబ్బంది వారికి మందు కలిపి ఇస్తారని అన్నారు. ప్రతీ గ్రామంలోని వరి రైతులు సామూహికంగా ఈ మందును ఎలుకలపై వినియోగిస్తే ఎలుకల బెడద పూర్తిగా తొలగిపోతుందన్నారు. మరింత సమాచారం కోసం సంబంధిత గ్రామాల్లోని రైతు సేవా కేంద్ర సిబ్బంది, మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రవీణ్ తెలిపారు.

ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయాలని వినతి

ప్రజాశక్తి - మామిడికుదురు

గత ప్రభుత్వ హయాంలో పాశర్లపూడి బాడవ హైస్కూల్లో విలీనం చేసిన మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులను పూర్వం మాదిరిగా ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయాలని స్థానికులు శుక్రవారం ఎంఇఒ లక్ష్మీనారాయణకు వినతిపత్రం సమర్పించారు. విద్యార్థులు హై స్కూల్ కి వెళ్లేందుకు 216వ జాతీయ రహదారి మీదుగా రాకపోకలు సాగించడమే కాకుండా మధ్యలో మద్యం దుకాణం ఉండటంతో తమ చిన్నారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పునరాలోచన చేయాలని, లేని పక్షములో తమ చిన్నారులను ప్రయివేటు స్కూల్లో చేర్పించాల్సి వస్తుందన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఎస్ఎంసి చైర్మన్ తోరం నాగరాజు, వేగి లక్ష్మీనారాయణ, పోతుమూడి నానాజీ ఉన్నారు.



ఎంఇఒకు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

నేరాలు ఘోరాలు

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మండలంలో రమణక్కపేట రహదారిలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు ముందస్తుగా వచ్చిన సమాచారంతో రమణక్కపేట రహదారిలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో వాహనంలో తరలిస్తున్న 4 టన్నుల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.వెంకటేష్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పట్టణ శివారు చెందుర్తి జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మండలంలోని చేబ్రోలు గ్రామానికి చెందిన గొర్ల గంగాధర్‌రావు తన పొలం పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై చెందుర్తి వెళుతుండగా 214 జాతీయ రహదారిపై వేగంగా వస్తున్న కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గంగాధర్‌రావు ఎగిరి కారు వెనకవైపు డిక్కీ మీద పడి తీవ్ర గాయాలు పాలయ్యాడు. సమాచారం తెలుసుకున్న బంధువులు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అతనిని మేడికవర్ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ ఎన్.రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సారా బట్టీపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

నాటు సారా బట్టీపై పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. మండలంలోని కోనపాపపేట శివారు జీడి తోటలో పిల్లి భూషణం అనే వ్యక్తి నాటు సారా బట్టీని నిర్వహిస్తుండటంతో పోలీసులు దాడి చేశారు. 100 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. నిందుతుడిపై కేసు నమోదు కోర్టులో హాజరుపర్చినట్లు ఆయన తెలిపారు.

గుళికలు చల్లుతూ కౌలు రైతు మృతి

ప్రజాశక్తి - కె.గంగవరం

మండలంలోని పానింగపల్లి గ్రామంలో మోర్త నాని(28) అనే యువకుడు గుళికలు చల్లుతూ మృతి చెందాడు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాణింగపల్లి గ్రామానికి మోర్త నాని తన తండ్రి ఆనందరావుతో కలిసి 4 ఎకరాలు పంట భూమిని కౌలుకు తీసుకున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం గుళికలు మందులు చల్లేందుకు పోలానికి వెళ్లాడు. మధ్యాహ్నం పురుగుల ముందు వాసనకు తీవ్ర అస్వస్థతకు గురై పడిపోయాడు. వెంటనే అతనిని పామర్రు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో రామచంద్రపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు గుర్తించారు. కౌలు రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

దాడిపై కేసు నమోదు

ప్రజాశక్తి - కరప

మండలంలోని యండమూరు గ్రామంలో కోడి కత్తితో ఒక వ్యక్తిపై దాడి చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ టి.సునీత తెలిపారు. ఈ నెల 8వ తేదీన యండమూరు గ్రామంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణం రథం ఊరేగింపు నిర్వహించారు. కాపుల రామాలయం వద్దకు రథం వచ్చే సమయంలో ఈశ్వర ప్రసాద్ అనే వ్యక్తి బాణా సంచా జువ్వలు వేశాడు. అక్కడే ఉన్న మారెళ్ళ అజయ్, మరికొంతమంది నువ్వు కావాలనే మా మీదకు జువ్వలు వేస్తున్నావు అని గొడవకు దిగారు. గ్రామస్తులు అందరూ వాళ్ళకి సర్ది చెప్పి అక్కడ నుండి వారిని పంపించేశారు. ఈ నేపథ్యంలో 13వ తేదీన సాయంత్రం 6.40 గంటలకు వెంకటేశ్వర స్వామి గుడి దగ్గరకు రమ్మని మారెళ్ళ అజయ్ జువ్వలు వేసిన ఈశ్వర్ ప్రసాద్‌ను పిలిచారు. తన ఇద్దరు స్నేహితులతో కలిసి ఈశ్వర్ ప్రసాద్ గుడి దగ్గరకు వచ్చారు. తన స్నేహితులతో కలిసి కోడి కత్తితో ఈశ్వర్ ప్రసాద్‌పై దాడి చేశాడు. ఈ దాడిలో ఈశ్వరప్రసాద్ గాయాల పాలయ్యాడు. దీంతో అతని స్నేహితులు ఈశ్వర ప్రసాద్‌ను రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



ప్రమాదానికి గురైన బాధితునికి పిహెచ్ సిలో వైద్యసేవలు అందిస్తున్న స్వీపర్ నాగమ్మ

ప్రమాద బాధితునికి స్వీపర్‌తో వైద్యం

ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం

ప్రజాశక్తి - కాట్రేనికోన

లక్ష్మివాడకు చెందిన చీకరుమిల్లి సూరిబాబు శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై గాయాల పాలయ్యాడు. అతన్ని కాట్రేనికోన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో విధుల్లో ఉన్న సిబ్బంది నిర్లక్ష్యం వహించి బాధితుడి గాయాలకు క్లీనింగ్ నర్సు చేయకుండా స్వీపర్ (ఊడ్చే సిబ్బంది) మానుపాటి నాగమ్మతో గాయాలను శుభ్రం చేసినట్లు బాదితుడి బంధువులు ఆరోపిస్తున్నారు. కాట్రేనికోన ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, గతంలో ఈ నర్సు ఒక చిన్న బాలిక కాలు నొప్పితో ఆసుపత్రికి వచ్చినప్పుడు నర్సు చేతితో కాకుండా తన కాలుతో బాలిక కాలును నొక్కి చికిత్స చేసిందని ఆరోపణలు ఉన్నాయి. ఇటువంటి సంఘటనల వల్ల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే స్థానికులు భయపడుతున్నారు. బాధితుల సదరు నర్సుపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సిబ్బందికి ప్రాథమిక వైద్య సేవల గురించి శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రాంతీయ ఆరోగ్య అధికారులు విచారణ జరిపి నిర్లక్ష్యంతో ఉన్న సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వైసిపిని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తాం

ప్రజాశక్తి - పిఠాపురం



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న దాడిశెట్టి రాజా

వైసిపిని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తామని జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా అన్నారు. శుక్రవారం ఆయన పిఠాపురం వైసిపి కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వంగా గీత ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తనపై నమ్మకంతో కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని నాయకులు, కార్యకర్తల అందరి సహాయ సహకారాలు, సలహాలు, సూచనలు తీసుకుని వైసిపిని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తామన్నారు. నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తుందని, మాజీ ఎంఎల్ఎ వల్లభనేని వంశీ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీసు వ్యవస్థను ఉపయోగించుకుని కూటమి ప్రభుత్వం దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతుందని విమర్శించారు. న్యాయవస్థలపై తమకు పూర్తి నమ్మకం ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం నియోజవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరు దొరబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యానాం వార్తలు



పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

యానాంలో కాంగ్రెస్ నేతల పర్యటన

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ఎంపి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యలింగం, మాజీ ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి, పుదుచ్చేరి సిఎల్‌పి నాయకుడు వైద్యనాథన్, పలువురు ఎంఎల్‌ఎలు శుక్రవారం యానాంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక కనకాలపేటలోని డంపింగ్ యార్డును వారు పరిశీలించారు. డంపింగ్ యార్డును తక్షణమే తరలించాలని కోరుతూ స్థానికులు ఎంపికి వినతిపత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా డంపింగ్ యార్డును తరలించాలని కోరుతున్నా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. దొమ్మేటి పేటలో మురికి కాలువను పరిశీలించారు. స్థానిక ఎలక్ట్రిసిటీ కార్యాలయం వద్ద విద్యుత్ ఛార్జీల పెంపుదలను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. రంగస్వామి ప్రభుత్వం ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని తక్షణమే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక దవులూరి కాంప్లెక్స్ వద్ద జరిగిన బహిరంగ సభలో పలువురు స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రముఖ వ్యాపారవేత్త కాటంశెట్టి రామమూర్తి పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి నాయకులు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొనుగుమట్ల విష్ణుమూర్తి, సబ్బతి శ్రీనివాసరావు, దుగ్గుదుర్తి అనిత తదితరులు పలు సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధాని దినేష్, విళ్ల చిన్ని, ప్రసాద్‌రాజు, చీకట్ల రామకృష్ణ, దవులూరి పతి, తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

పశువుల ఆసుపత్రిలో స్వచ్ఛభారత్

ప్రజాశక్తి - యానాం

నేతాజీ సుభాష్ చంద్రబోస్ గవర్నమెంట్ ఐటిఐ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులు శుక్రవారం స్థానిక పశువుల ఆసుపత్రి ఆవరణలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా 40 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొని వ్యర్థాలను తొలగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చింతపల్లి కృష్ణసుధాకర్ పాల్గొన్నారు.

సంజీవయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 104వ జయంతిని జిల్లాలో పలు చోట్ల శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు.

అమలాపురం: స్థానిక కలెక్టరేట్ నందు దామోదరం సంజీవయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. జెసి టి.నిషాంతి ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సంజీవయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒలు, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దామోదరం సంజీవయ్య జయంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహిఇంచారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, నియోజకవర్గ కోఆర్డినేటర్ అయితాబత్తుల సుభాషిణి, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, మహబూబ్ షకిల, జోగి అర్జున్ రావు, పేరి శర్మ, ఏలేశ్వరపు రాధాకృష్ణ, మొల్లేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాజోలు:సఖినేటిపల్లి మండలం సంజీవయ్య కాలనీ లో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని కాలనీవాసులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాలనీలోని సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొలి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య చేసిన సేవలను కొనియాడారు. జోహార్ సంజీవయ్య అంటూ నినాదాలు చేశారు. దళిత ముఖ్యమంత్రి పేరు పై సంజీవయ్య కాలనీ ఏర్పడడానికి ఆయన పేదలకు చేసిన సేవలే ఇందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో సంజీవయ్య కాలనీ సంఘ ప్రెసిడెంట్ కె.రాజీవ్‌భూషణ్, జె.కుమారరత్నం, పి.రాజ్ కుమార్, డి.రాజ్ కుమార్, డి.బాబూరావు , ఎన్ బాలరాజు, కె.రత్నరాజు, కె.విజయరత్నం, డి. సువర్ణరత్నం, టి.రత్నరాజు, ఎన్.నవీన్, జి.విల్లింగ్టన్, జె.సుశీల్‌కుమార్, సంఘ సభ్యులు యూత్ సభ్యులు పాల్గొన్నారు .**ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బాలయోగి కాలవ రోడ్ నందు వడ్డీ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో శుక్రవారం దామోదర సంజీవయ్య జయంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముషిని శివ ప్రసాద్, గోడి భాస్కర రావు, గుబ్బల రవి, ఎంటి.ప్రసాద తదితరులు పాల్గొన్నారు.

అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - సామర్లకోట

గ్రామంలోకి ఎవరైనా అపరిచిత వ్యక్తులు వస్తే అప్రమత్తంగా ఉండాలని సిఐ కృష్ణభగవాన్ సూచించారు. ఇటీవల తమ కాలనీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తున్నట్లు కాలనీ వాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం పిఠాపురం రోడ్‌లో ఉన్న టిడ్కో కాలనీ ప్రాంతాన్ని సిఐ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసులతో మాట్లాడుతూ ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తులు కనిపిస్తే పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. అలాగే గృహాలలో ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు అద్దె కొరకు వచ్చిన వారి గురించి సమాచారం ఇవ్వాలన్నారు. పట్టణానికి దూరంగా ఉన్న గృహాల వద్ద నివసిస్తున్న ప్రజలు భయపడకుండా ధైర్యంగా ఉండి తమ సహాయం పొందాలని తెలిపారు.

చురుకుగా సమిత్వ సర్వే

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలో మోడల్ గ్రామా లుగా గుర్తించిన పోచవరం, ప్రక్కిలంక గ్రామాల్లో సమిత్వ సర్వే నిర్వహిస్తున్నామని ఎంపిడిఒ రమణ తెలిపారు. ఈ సర్వేలో భాగంగా ప్రతి ఇంటి స్థలాలను రోవర్, సాటిలైట్ ద్వారా కొలతలు చేసి ఇంటి సరిహద్దులు సేకరిస్తారని ఎంపిడిఒ తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న ఈ సర్వేను శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి అమ్మాజీ, డివిజనల్ పంచాయతీ అధికారి శాంతామణి పరిశీ లించారు.

పలువురికి పెళ్లి కానుకల అందజేత

ప్రజాశక్తి - జగ్గంపేట



పెళ్లి కుమార్తెకు చెక్కును అందిస్తున్న జ్యోతుల నవీన్

నియోజకవర్గంలో శుక్రవారం వివాహం చేసుకున్న పలువురికి టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పెళ్లికానుకలను అందజేశారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ తరుపున నియోజకవర్గంలో వివాహం చేసుకుంటున్న పెళ్లి కుమార్తెకు రూ.20 వేలు అందజేయడం విధితమే. ఈ నేపథ్యంలోనే శుక్రవారం గండేపల్లి మండలంలో నలుగురికి, జగ్గంపేట మండలంలో ఇద్దరికి, కిర్లంపూడి మండలంలో ముగ్గురికి, గోకవరం మండలంలో ముగ్గురికి ఒక్కొక్కరికీ రూ.20 వేలు చొప్పున రూ.2.40 లక్షలను ఆయన అందజేశారు. ఒకేరోజు 14 మంది పెళ్లికుమార్తెలకు అందజేయడం రికార్డుగా నిలిచింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఆడబిడ్డ పెళ్లి చేసుకుంటే తొమ్మిది రోజుల ముందు స్థానిక జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కార్యాలయంలో దరఖాస్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బద్ది సురేష్, చదరం చంటిబాబు, బుర్రి సత్తిబాబు, అనుకూల శ్రీకాంత్, ముర్రి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.



విజేతకు బహుమతిని అందిస్తున్న నిర్వాహకులు

ఉత్సాహంగా లేగ దూడల పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని జి.రాగంపేటలో లేగ దూడలకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఆ గ్రామ రైతులే కాకుండా పరిసర గ్రామాల రైతులు తిలకించారు. పోటీలు అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు లేగ దూడలను ఎంపిక చేశారు. నాలం వీరభద్రరావు (ప్రథమ), బాసర కృష్ణ (ద్వితీయ), మలిరెడ్డి దుర్గ (తతీయ)లకు బహుమతులు అందజేశారు. న్యాయ నిర్నేతగా కిర్లంపూడి పశు వైద్యాధికారి డాక్టర్ వెన్నా వినోద్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ అంబేద్కర్, అసిస్టెంట్ డైరెక్టర్ తుమ్మల రామస్వామి, డాక్టర్ మస్తాన్‌బీ, బి.ప్రసాద్, కె.కోటి, పుష్పరాజు, పి.ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

వికలాంగుల గుర్తింపు కోసం ఇంటింటా సర్వే

ప్రజాశక్తి - పిఠాపురం

నియోజవర్గంలో వికలాంగుల గుర్తింపు కోసం ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ప్యానల్ లాయర్లు, పారా లిగల్ వాలంటీర్లు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు రోజువారిగా ఈ సర్వే నిర్వహిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు ఏ విధమైన గుర్తింపు ఇస్తున్నాయి, ఏ విధమైన సౌకర్యాలు కల్పిస్తుంది? వారికి ఏ విధమైన సౌకర్యాలు కావాలి అనే అంశాలపై సర్వే చేస్తున్నారు. ఇప్పటివరకు గొల్లప్రోలు మండలంలో కొడవలి, తాటిపర్తి, పిఠాపురం మండలంలో కోలంక గోకివాడ, ఎల్ఎన్.పురం, జగపతిరాజపురం, మాధవపురం, కొత్తపల్లి మండలంలో నాగులపల్లి, ఉప్పాడ తదితర గ్రామాల్లో ఈ సర్వే పూర్తి చేశారు. ఈ నెల 24వ తేదీలోపు ఈ సర్వే పూర్తి చేయవలసి ఉందని కోర్టు సిబ్బంది తెలిపారు.

బాలునికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఎస్.అగ్రహారం గ్రామానికి చెందిన నవీన్ అనే బాలుడుకు బ్రెయిన్ స్ట్రోక్‌కు గురికావడంతో స్థానిక సెయింట్ థామస్ పాఠశాల యాజమాన్యం సమకూర్చిన నగదును శుక్రవారం బాలుడు కుటుంబ సభ్యులకు పాఠశాల కరస్పాండెంట్ డి.దేవసుకుమార్ అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యానికి బాలుడు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

16న ఉచిత వైద్య సేవా శిబిరం

ప్రజాశక్తి - మామిడికుదురు

మండలంలోని మొగలికుదురు సత్యసాయి కళ్యాణ మండపములో సత్యసాయి సేవాసంస్థ ల ఆధ్వర్యంలో ఈనెల 16న ఆదివారం ఉచిత వ్యాస్కులర్ వ్యాధుల వైద్య శిబిరం ఏర్పాటు చేశామని సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు అడబాల కొండబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో రూ. 4,500 విలువచేసే కలర్ డాప్లర్ ఆల్ట్రా సాండ్ పరీక్షలు ఉచితంగా చేస్తారని ఆయన తెలిపారు. రోగులు దీనినిసద్వినియోగం చేసుకోవాలని కోరారు

'ఎన్ఎంఎంఎస్'లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - యంత్రాంగం

ఈ ఏడాది జరిగిన ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో డాక్టర్‌బిఆర్.అంబేద్కర్‌కోనసీమ జిల్లాలో జడ్‌పి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను పలువురు అభినందించారు.

ఉప్పలగుప్తం: మండంలోని గొల్లవిల్లి జడ్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు జాతీయస్థాయిలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. విద్యార్థినులు దూనబోయిన లలితా మణి ప్రియ, సవరపు రష్మిత, నేతల జెస్సికలను శుక్రవారం ఆ పాఠశాలలో ఎంఇఒలు కె.కిరణ్‌బాబు, ఎస్.సత్యకృష్ణ, ఎస్ఎంసి ఛైర్మన్ వాలా సత్యనారాయణ, హెచ్ఎం ఎల్.రాణి ఉపాధ్యాయులు అభినందించారు. మండలంలోని చల్లపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థి గెద్దాడ సన్ని, ఉప్పలగుప్తం పేరాయి చెరువు ఎంపియుపి పాఠశాల విద్యార్థి పండు వినోద్ కుమార్ లు కూడా ఎన్ఎంఎంఎస్ పరీక్షలో విజయం సాధించి జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికయ్యారు. **కె.గంగవరం:** జాతీయస్థాయి లో జరిగిన స్కాలర్ షిప్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచి కె.గంగవరం చెందిన పలివెల మహాలక్ష్మి ఎంపికైంది. మొత్తం కె.గంగవరం మండలం నుంచి ఐదుగురు ఎంపికయ్యారని ఉపాధ్యాయులు నందూరి భీమరాజు తెలిపారు. కె.గంగవరం హైస్కూల్ విద్యార్థిని ఎంపిక పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు మహాలక్ష్మిని అభినందించారు.

రావులపాలెం: మండలంలోని ఈతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు లంకె దినేష్, అడగళ్ళ బిందు లక్ష్మీప్రియ, షేక్ ఆయేషా, కోసూరి సుగుణ, సిహెచ్. లక్ష్మీప్రియ, వల్లపురెడ్డి దీపిక, ఏపుగంటి సంజన కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్‌షిప్ కు సెలెక్ట్ అయ్యారని హెచ్ఎం కెఎస్‌వి.కృష్ణారెడ్డి తెలిపారు. మండలంలో 14 మంది విద్యార్థులు సెలెక్ట్ కాగా అందులో సగం మంది ఈతకోట హై స్కూల్ నుండి ఎంపిక కావడం విశేషమన్నారు. విద్యార్థులు పలువురు అభినందించారు.

వీర జవాన్లకు ఘన నివాళి

ప్రజాశక్తి - కొత్తపేట

పూల్వామాలో 2019 ఫిబ్రవరి 14న సైనికులను తీసుకువెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద కారుతో ఆత్మాహుతి బాంబు దాడి ఘటనలో మతి చెందిన జవానులకు కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు శుక్రవారం నివాళులు అర్పించారు. కొత్తపేట బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, జిల్లా టిడిపి అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, బండారు సంజీవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ దాడిలో ప్రాణాలు కోల్పోయిన జవానులను గుర్తు చేసుకుంటూ వారికి నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు .సైనికులు లేనిదే దేశ సరిహద్దులో రక్షణ లేదని సైనికుల త్యాగాలను సత్యానందరావు కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పెనుగుదురులో బంగారం చోరీ

ప్రజాశక్తి - కరప

మండలంలోని పెనుగుదురు గ్రామంలోని తాళం వేసి ఉన్న ఇంటిలోని బంగారం నగలు దొంగలు చోరీకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని పబ్బినీడి అప్పారావు దంపతులు ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటలకు పాయకరావు మండలం సత్యవరం గ్రామం పెళ్ళికి వెళ్లారు. ఈనెల 13వ తేదీన 10.30 గంటలకు తిరిగి ఇంటికి వచ్చారు. ఇంటి మెయిన్ డోర్ తెరిచి ఉండటంతో లోనికి ప్రవేశించి పరిశీలించగా బట్టలు చిందరవందరగా పడేసి, తాళం వేసి ఉంచిన బీరువాలో ఉన్న బంగారం వస్తువులు ఎత్తుకుపోయినట్లు గుర్తించారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నాలుగు పోలింగ్ బూత్‌ల ఏర్పాటు

ప్రజాశక్తి - చాగల్లు

పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి మండలంలో నాలుగు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తహాశీల్దార్ ఎం.మెరికమ్మ తెలిపారు. చాగల్లు మండలంలో 2629 ఓటర్లు ఉన్నారని ఆమె తెలిపారు.



కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పిస్తున్న ఆదిత్య విద్యార్థులు

పుల్వామా అమరవీరులకు ఘన నివాళి

ప్రజాశక్తి - కాకినాడ, పెద్దాపురం

ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో పుల్వామా అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బ్లాక్ డే చిత్రాన్ని గీసిన విద్యార్థులకు ప్రోగ్రాం ఆఫీసర్ టి.తేజేశ్వరరావు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జ్ మూర్తి, ఎన్ఎస్ఎస్ పిఒలు టి తేజేశ్వరరావు, ఐ.గౌరీప్రియ, అధ్యాపకులు పృథ్వీకృష్ణ, ఎల్ఎస్.వెంకటేష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. అలాగే పెద్దాపురం మండలం దివిలి గ్రామంలో ఎస్ఐ వి.మౌనిక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమె పుల్వామా అమరవీరుల త్యాగాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో దివిలి కిట్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు. అలాగే టిడిపి మండల అధ్యక్షులు కొత్తిం వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దివిలి గ్రామంలో పుల్వామా అమరవీరుల సంస్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి సర్పంచ్ మోయిళ్ల కృష్ణమూర్తి, పులిమేరు సర్పంచ్ తుమ్మల నాని, రేలంగి బుజ్జి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.